సిద్దిపేట పట్టణంలోని షిర్డీ సాయిబాబా దేవాలయంలో భక్తుల పూజలు

గజ్వేల్ : హౌసింగ్ బోర్డు కాలనీలోని సాయిబాబా దర్శించుకున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

వర్గల్ : చదువులతల్లికి ప్రత్యేకపూజలు చేస్తున్న వేదపండితులు

కుకునూరుపల్లిలో వేపచెట్టు హన్‌మాన్ ఆలయంలో పూజలు చేస్తున్న సభ్యులు

కొండపాక(కుకునూరుపల్లి) : మర్పడగ క్షేత్రంలో శాకంబరి అలంకరణలో విజయదుర్గా మాత

భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి

జిల్లా వ్యాప్తంగా గురు పౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం నుంచి సాయిబాబా మందిరాల్లో భక్తులు పూజలు చేశారు. గజ్వేల్ పట్టణంలోని ఆలయాల్లో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వర్గల్ మండలంలోని నాచగరి లక్ష్మీనృసింహస్వామిదేవస్థానం, వర్గల్ విద్యాధరి సరస్వతీమాత ఆలయం, షిర్డీసాయిబాబా ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యే పూజలు నిర్వహించారు. కొమురవెల్లి మండలంలోని మర్రిముచ్చాలలో సంద్రానంద ఆశ్రమం, కొండపాక మండలంలోని మర్పడగలో కొలువుదీరిన విజయదుర్గ సమేత సంతాన మల్లికార్జున క్షేత్రంలోగురుపౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు.

- సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, జూలై 21

సిద్దిపేట టౌన్ : లోక కల్యాణార్థం హోమం చేస్తున్న వేద పండితులు

సిద్దిపేటలో కురుస్తున్న వర్షంలో గొడుగుల సాయంతో బయటకు వెళ్తున్న ప్రజలు

తెరిపినివ్వని వాన..

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం ఫలితంగా మూడు రోజులుగా సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా విస్తారంగ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచి మొదలైన వాన ఓ మోస్తరుగా ఎడతెరిపిని ఇవ్వకుండా కురుస్తూనే ఉన్నది. దీంతో రైతుల వ్యవసాయ పనులకు ఆటంకం ఏర్పడింది.

- సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, జూలై 21

హుస్నాబాద్‌లో వర్షంలో గొడుగుతో వెళ్తున్న ప్రజలు

బెజ్జంకి : సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

హుస్నాబాద్ డివిజన్‌లో 31.9మి.మీ.ల వర్షపాతం నమోదు

హుస్నాబాద్, జూలై 21: హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, బెజ్జంకి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో 24 గంటల్లో సగటున 31.9 మి.మీ.ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. శనివారం నుంచి ఆదివారం రాత్రి వరకు తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా ముసురు పడుతున్నది. డివిజన్‌లోని మద్దూరు మండలంలో గడిచిన 24 గంటల్లో అత్యధికంగా 42.3మి. మీ.ల వర్షం పడింది. అత్యల్పంగా బెజ్జంకి మండలంలో 18.6 మి.మీ.ల వర్షం పడింది. కోహెడ మండలంలో 33.3మి. మీ.లు, హుస్నాబాద్‌లో 24.4మి.మీ.లు, అక్కన్నపేటలో 39.0 మి.మీ.లు, ధూళిమిట్ట మండలంలో 34.0మి.మీ.ల వర్షం పడింది. ఆరు మండలాల్లో కలిపి సగటున 31.9మి. మీ.ల వర్షపాతం నమోదైంది.

పంటలకు కేంద్రం మద్దతు ధర ప్రకటించాలి

ఎంపీ మల్లురవికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మిరుదొడ్డి, జూలై 21 : రైతులు పండించిన ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి (డీబీఎఫ్) శంకర్, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) రాష్ట్ర కన్వీనర్ విశ్వపద్మ అన్నారు. ఆదివారం డీబీఎఫ్, ఎస్‌కేఎం నాయకులు కలిసి రైతులకు కేంద్రం మద్దతు ధరను కేటాయించే విధంగా పార్లమెంట్‌లో చర్చించాలని కోరుతూ ఎంపీ డాక్టర్ మల్లురవికి హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం నెర వేర్చాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సహాయ కార్యదర్శి శోభన్, తదితరులు ఉన్నారు.

భూ వివాదంలో హెడ్‌కానిస్టేబుల్‌పై దాడి

హుస్నాబాద్‌రూరల్, జూలై 21 : భూ వివాదంలో హెడ్‌కానిస్టేబుల్‌పై ఇద్దరు వ్యక్తులు దాడికి పాల్పడిన సంఘటన మండలంలోని రాములపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాములపల్లికి చెందిన నాయిని రవీందర్ కరీంనగర్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అతడి వ్యవసాయ భూమికి వెళ్లే దారి విషయంలో తగాదా నడుస్తున్నది. పొలం దున్నడానికి ఉదయం ట్రాక్టర్ తీసుకుని వెళ్తుండగా గ్రామానికి చెందిన ఇద్దరు జూనియర్ లైన్‌మెన్లు నాగయ్య, అయిలయ్య కలిసి రవీందర్‌పై గొడ్డలితో దాడిచేయడంతో గాయపడ్డాడు. వెంటనే స్థానికులు రవీందర్‌ను హుస్నాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పెద్ద మనుష్యుల మధ్య పంచాయితీ జరుగుతున్నా పుల్ల నాగయ్య, అయిలయ్య తమతో పదే పదే గొడవపడుతూనే ఉన్నారని రవీందర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ ప్రభుత్వ దవాఖానకు చేరుకొని చికిత్స పొందుతున్న రవీందర్‌ను సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం రవీందర్‌ను కరీంనగర్‌కు తరలించారు.

ఐకేపీ వీవోఏలకు కనీస వేతనాలు చెల్లించాలి

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి

సిద్దిపేట కమాన్, జులై 21 : గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఐకేపీ వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి, కిష్టయ్య అన్నారు. ఆదివారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ సంఘంలో గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వీవోఏల వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలన్నారు. ప్రభుత్వం వారితో వెట్టిచాకిరి చేయించుకుంటూ వేతనాలు అందించడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కనీస వేతనాలు అందించాలని సూచించారు.బీవోఏలు మహేశ్, మల్లేశం, శ్రీనివాస్, పద్మ, నికిత, ఎల్లస్వామి, రవి, స్వప్న, వెంకటలక్ష్మి, వినోద, శోభ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

గురువులకు అండగా నిలవాలి

గురు పూజోత్సవంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

యోగా దంపతులు తోట సతీశ్ సంధ్యలను సన్మానిస్తున్న సభ్యులు

సిద్దిపేట, జులై 21 : అజ్ఞాన అంధకారాలను దూరం చేసే దీపాలు గురువులని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట వ్యాస మహర్షి యోగా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గురు పూజోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గురువులం టే ఉపాధ్యాయులు మాత్రమే కాదని మనకు దిశానిర్దేశం చేసే ఎవరైనా గురువులేనని తెలిపారు. గురువుగా ఎదగాలని, గురువులకు అండగా నిలిస్తేనే సమాజ మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ , భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ అధ్యక్షుడు తోట అశోక్, నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, జర్నలిస్టు కె.అంజయ్య, సిద్దిపేట జిల్లా ట్రస్మ ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, తపస్ రాష్ట్ర నేత శ్రీనాకర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా యోగ దంపతులు తోట సతీశ్ సంధ్యలను సన్మానించారు. అదే విధంగా గురుపూజోత్సవ సందర్భంగా యోగ, సేవ, రక్తదాన, విద్య, అనాథ ఆశ్రమ నిర్వహణ లో విశేష సేవలు అందించిన వెంకటేశ్, ఓర శ్రీనివాస్, దాసరి చంద్రశేఖర్, గడ్డం యాదగిరి, జయశ్రీ, రజిత, వివేకానంద టీచర్స్ అసోసియేషన్ చేర్యాల వారికి వజ్ర పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో చిప్ప ప్రభాకర్, గంగాపురం శ్రీనివాస్, కుమార్, సురేశ్, వేణు, సతీశ్, నర్సింహులు, లింగమూర్తి, స్వామి, శ్రీనివాస్‌రెడ్డి, జలంధర్, నరసింహచారి, ఆనంద్, చందన, కవిత, వనజ, మంజుల, ఉమాదేవి పాల్గొన్నారు.

ఆరోగ్యం విషమించి యువకుడు మృతి

గజ్వేల్, జూలై 21: గడ్డిమందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ధర్మారెడ్డిపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. సీఐ సైదా తెలిపిన వివరాలప్రకారం.. గ్రామానికి చెందిన మర్కంటి శ్రావణ్ కుమార్ (19) పొలం పనులకు వెళ్లమని తండ్రి మందలించగా మనస్తాపానికి గురయ్యాడు. తల్లి పక్షవాతంతో బాధపడుతుండగా జీవితంపై విరక్తి చెంది ఈనెల 6న వ్యవసాయ పొలం వద్ద గడ్డిమందు తాగాడు. హైదరాబాద్‌లోని దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం విషమించి మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

కొమురవెల్లి, జూలై 21 : కొమురవెల్లి మండల కేంద్రం నుంచి ఐనాపూర్ వెళ్లే దారిలో ఆదివారం సాయంత్రం కొమురవెల్లి ఎస్సై లింగంపల్లి రాజుగౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ నిర్వహించారు. ఐనాపూర్‌కు చెందిన ఏర్పుల యాదగిరి పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో పాటు ఎస్సైపై దురుసుగా ప్రవర్తించడంతో అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఏఎంసీ డైరెక్టర్‌కు సన్మానం

మద్దూరు(ధూళిమిట్ట), జూలై 21: చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నూతనంగా నియామకమైన అర్జున్ పట్ల గ్రామానికి చెందిన సింగపాక కుమార్‌ను ఆదివారం పలువురు గ్రామస్తులు సన్మానించారు. మాజీ సర్పంచ్ భీంరెడ్డి నర్సింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గంభీర్‌పూర్‌లో మహంకాళి జాతర

బోనమెత్తిన బీఆర్ఎస్ నాయకురాలు కత్తి కార్తిక

దుబ్బాక,జూలై 21: దుబ్బాక మండలం గంభీర్‌పూర్‌లో ఆదివారం మహంకాళి అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించారు. మండలంలో పలు గ్రామాల్లో వన భోజనాలకు తరలివెళ్లారు. గంభీర్‌పూర్‌లో అమ్మవారిని బీఆర్ఎస్ నాయకురాలు కత్తి కార్తిక దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ సర్పంచ్ భాస్కర్, నాయకులు బనాల శ్రీనివాస్, మైసయ్య, నర్సింహులు, దేవిరెడ్డి, స్వామి తదితరులు ఉన్నారు.

మల్లన్న ఆలయంలో భక్తుల పూజలు

చేర్యాల, జూలై 21 : కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ఆదివారం 5 వేల మంది భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయవర్గాలు తెలిపారు. శనివారం సాయం త్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు మరికొందరు భక్తులు స్వామి వారి నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షణలు, కోడెల స్థంభం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో కలిసి దర్శించుకున్నారు.

గురువును గౌరవించడం మన సంస్కృతి

యోగా శిక్షకురాలు అయిలేని అనితను సన్మానిస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న తదితరులు

హుస్నాబాద్‌టౌన్, జూలై 21: విద్యతో పాటు పలు అంశాల్లో బోధనచేసే గురువులను గౌరవించడం అనాధిగా వస్తున్న మన సంస్కృతికి నిదర్శనమని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. స్థానిక ధర్మయోగ శిక్షకురాలు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితను యోగా శిష్యులు ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న మాట్లాడుతూ విజ్ఞానం దోచుకుపోలేనిదని, మంచి మార్గం చూపించే గురువులను సన్మానించడం మన సంస్కృతి అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బోజు రమాదేవి, చిత్తారి పద్మ, వాల సుప్రజ, యోగా బృందానికి చెందిన సుచ్రిత, శ్రీదేవి, కన్యాకుమారితోపాటు పలువురు ఉన్నారు.

పూర్వవిద్యార్థుల 'ఆత్మీయ సమ్మేళనం'



బెజ్జంకి మండల కేంద్రంలోని గీతా ఉన్నత పాఠశాలలో 2001-02 పదో తరగతి పూర్వ విద్యార్థులు స్థానిక లయన్స్ భవనంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు.

-బెజ్జంకి, జూలై 21

గ్రామదేవతలకు ఘనంగా బోనాలు

బోనాల ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు

సిద్దిపేట టౌన్, జూలై 21 : తెలంగాణ సంస్కృతికి సాంప్రదాలయాలకు ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవం ఆదివారం జిల్లా కేంద్రం సిద్దిపేటలో వైభవంగా జరిగింది. ఆషాఢ మాసంలో గ్రామ దేవతలకు భక్తులు బోనాలను సమర్పించడం అనవాయితీగా వస్తున్నది. అందులో భాగంగా దీకొండ మైసమ్మ, ఇందిరానగర్ విశ్వబాహ్మణ పోచమ్మ సంఘం, ఐదో వార్డు ఎల్లమ్మ తల్లికి ఆలయ, ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులు అమ్మవారికి బోట్టు, బోనం సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం జోగిని భవిష్యవాణిని వినిపించింది. అంతకుముందు డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలు,శివసత్తుల పూనకాల మధ్య మహిళలు బోనాల ఊరేగింపు పట్టణ పురవీధుల్లో వేడుకగా నిర్వహించారు. ఉత్సవాల్లో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులా రాజనర్సు, 5 వార్డు కౌన్సిలర్ వినోద్ గౌడ్, విశ్వబాహ్మణ సంఘం అధ్యక్షుడు మట్రోజ్ శ్రీనివాస్ చారి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

సిద్దిపేట, జులై 21 : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం కారణంగా మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజులా రాజనర్సు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలవల్ల ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు స్థానిక కౌన్సిలర్‌తో కలిసి వార్డులో పర్యటించాలన్నారు. వర్షాల వల్ల శిథిలావస ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉన్నందున అందులో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. బల్దియాలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 950550 7248 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.

శిథిలావస్థ ఇండ్లను ఖాళీ చేయాలి

9వ వార్డులో శిథిలమైన ఇండ్లయజమానుల మాట్లాడుతున్న కౌన్సిలర్ బొజ్జ హరీశ్

హుస్నాబాద్‌టౌన్, జూలై 21: శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉండటం ప్రమాదకరమని పునరావాస కేంద్రాలకు రావాలంటూ పలువురు ఇండ్ల యజమానులకు 19వ వార్డుకు చెందిన కౌన్సిలర్ ఆదివారం బొజ్జ హరీశ్ అప్రమత్తం చేశారు. వర్షాలతో ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉందని, మీలాంటి వారికోసమే టీటీసీ కేంద్రంలో పునరావాసం ఏర్పాటు చేశామన్నారు. వార్డు అధికారి సత్తార్‌తోపాటు పలువురు ఉన్నారు.

మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్‌లైన్

హుస్నాబాద్‌టౌన్, జూలై 21 : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో హుస్నాబాద్ మున్సిపాలిటీ ఆదివారం ప్రత్యేక హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. పట్టణంలోని ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే హెల్ప్‌లైన్ కేంద్రంలోని 7337347610 గల నంబర్‌కు ఫోన్‌చేసి సమస్యలు తమదృష్టికి తీసుకురావాలని మున్సిపల్ అధికారులు కోరుతున్నారు. పలువురు మున్సిపల్ సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని సైతం ఏర్పాటుచేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితా వెంకన్న, కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

కొండపాక(కుకునూరుపల్లి), జూలై 21 : పేకాట స్థావరంపై పోలీసుల దాడి చేసి రూ.37,500 నగదుతో పాటు 6 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని రెండు కార్లు సీజ్ చేసిన సంఘటన ఆదివారం కుకునూరుపల్లి మండలంలోని మంగోల్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగోల్‌లో ఒకరి ఇంట్లో కొంత మంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారనే సమాచారంతో తొగుట సీఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో కలిసి దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి నుంచి రూ.37,500 నగదు, 6 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని 2 కార్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా తొగుట సీఐ లతీఫ్ మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

మహిళల 'గోరింటాకు' సంబురాలు

గోరింటాకు సంబురాల్లో మహిళలు

హుస్నాబాద్‌రూరల్, జూలై 21 : హుస్నాబాద్ పట్టణంలోని వైశ్యభవన్‌లో ఆదివారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో గోరింటాకు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలందరూ సామూహికంగా గోరింటాకు తీసుకువచ్చి అలంకరించుకున్నారు. అంతకు ముందు వాసవీకన్యకా పరమేశ్వరి అమ్మవారిని కూరగాయలతో అందంగా అలంకరించి శాకంబరి పూజలు నిర్వహించారు.

వ్యవసాయం తెలియని వారికి చైర్మన్ పదవా ?

సీపీఎం నాయకులు

చేర్యాల, జూలై 21 : వ్యవసాయం అంటే తెలియని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి హైదరాబాద్ నివాసి నల్లనాగుల శ్వేతను చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా నియమించి డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేర్యాలకు ద్రోహం చేశారని ఆదివారం సీపీఎం నాయకులు విమర్శించారు. మండల కార్యదర్శి కొంగరి వెంకట్‌మావో, పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు మాట్లాడుతూ చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని డబ్బులకు కొమ్మూరి అమ్ముకున్నట్లు ఆరోపించారు. సిద్దిపేట జిల్లా చేర్యా ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని చేర్యాల ప్రాంత ప్రజలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తప్పును తెలుసుకొని హైదరాబాద్‌లో ఉంటున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని చైర్‌పర్సన్ పదవి ఉంచి తొలిగించి చేర్యాల ప్రాంతానికి చెందిన వారికి కేటాయించాలని సూచించారు. సమావేశంలో నాయకులు ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, దర్శనం రమేశ్, రాళ్లబండి భాస్కర్ తదితరులు ఉన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

మద్దూరు(ధూళిమిట్ట), జూలై 21: కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతుబీమా(2024-25) కోసం దరఖాస్తు చేసుకోవాలని మద్దూరు మండల వ్యవసాయ శాఖ అధికారి బూరెల రామకృష్ణ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి మద్దూరు మండలంలో జూన్ 28 తేదీ వరకు కొత్తగా 3041 మంది రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు పొందినట్లు తెలిపారు. వీరంతా రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 1965 ఆగస్టు 14 నుంచి 2006 ఆగస్టు 14 మధ్యలో పుట్టిన వారు అర్హులని తెలిపారు. రైతుబీమా కోసం రైతులు దరఖాస్తు ఫారంతో పాటు పట్టా పాసుబుక్, ఆధార్, నామినీ ఆధార్ జిరాక్స్ పత్రాలను తీసుకొని అందుబాటులో ఉన్న ఏఈవోల వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆగస్టు 5 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సౌదీలో బేగంపేట వాసి మృతి

బెజ్జంకి, జూలై 21: మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన రాగి రవి (55) అనారోగ్యంతో సౌదీ అరేబియా దేశంలో ఈనెల 13న మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. అక్కడ గొర్లు కాచేందుకు వెళ్లిన ఆయన ఆరోగ్యం క్షీణించి మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేసి, కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.